## వసతిగృహ సంక్షేమాధికారి తిరుపతిరావు బదిలీ



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహ సంక్షేమాధికారి(వార్డెన్)కంభం తిరుపతిరావు బదిలీ అయ్యారు.ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన సత్తుపల్లి మండల కేంద్రంలోని పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహానికి బదిలీ పై వెళ్లారు.ఈయన స్థానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు గిరిజన బాలుర వసతి గృహం సంక్షేమాధికారి కొమరగిరి భరత్ బదిలీ పై వచ్చారు.2018లో ఇక్కడ విధుల్లో చేరిన తిరుపతిరావు గిరిజన వసతి గృహాన్ని ప్రభుత్వ గురుకుల హాస్టళ్లకు ధీటుగా తీర్చిదిద్దారు.తల్లితండ్రుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా వసతి గృహంలో చేరిన ఎంతో మంది నిరుపేద గిరిజన విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడి వారి అభిమానాన్ని చూరగొన్నారు.ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ వహించి,వారి అభ్యున్నతికి కృషి మన్ననలు పొందారు.కాగా బదిలీ పై వెళ్లిన ఆయనను వసతి గృహ సిబ్బంది సోమవారం శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో శ్రీదేవి,పద్మ,నాగరాజు,శ్రీలత,పద్మ,సుభద్ర, షాహెదా,తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి అభివృద్ధికి పలు అంశాలపై ఎండి సంతోష్ తో చర్చించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**చర్లపల్లి, రాజముద్ర న్యూస్:** చర్లపల్లి డివిజన్ పరిధిలో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ,ఇతర మౌలిక వసతుల సమస్యలపై వాటర్ వర్క్స్ ఎండి సంతోష్ ని మర్యాదపూర్వకంగా కలిసి, స్థానిక సమస్యలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్చించారు. ప్రతి కాలనీలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నీటి సరఫరాను మెరుగుపరచాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నూతన పనుల మంజూరు చేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సానుకూలంగా స్పందించిన ఎం డి సంతోష్,సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా వాహనం పట్టివేత

**బెజ్జంకి, రాజముద్ర న్యూస్ :** బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ తోట తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన వాహన తనిఖీలలో చుక్క సామికృత్ అనే వ్యక్తి అక్రమంగా ఇసుక తరలిస్తున్న బడా దోస్త్ వాహనంతో పట్టుబడ్డాడు. వాహనంలో ఉన్న ఇసుకకు సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు చూపించలేకపోవడంతో కేసు నమోదు చేశారు.అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్ఐ తెలిపారు. ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు.




## తెలంగాణ తల్లి విజయం: పోరాటాల పుణ్యఫలం – జూన్ 2 ఆవిర్భావ దినోత్సవం

**-త్యాగాల చరిత్ర నుంచి అభివృద్ధి దిశగా తెలంగాణ పయనం**







**బాన్సువాడ, రాజముద్ర న్యూస్:** జూన్ 2... తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన గర్వకారణమైన రోజు. ఎన్నో ఏళ్ల పాటు సాగిన ఉద్యమాలు, విద్యార్థుల త్యాగాలు, ప్రజల ఆత్మగౌరవ పోరాటం ఫలితంగా 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ఈ రోజు కేవలం రాష్ట్ర పుట్టినరోజు మాత్రమే కాదు, ఒక స్వాభిమాన చరిత్రకు గుర్తుగా నిలిచిన దినోత్సవం. తెలంగాణ ఉద్యమం అనేది సాధారణ రాజకీయ ప్రక్రియ కాదు. అది ఒక భావోద్వేగం, ఒక ఆత్మగౌరవ యాత్ర. ఉద్యోగాలు, నీరు, నిధులు, నియామకాలలో జరిగిన అన్యాయాలపై ప్రజలు ఏకమై, తమ హక్కుల కోసం పోరాడారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు – అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో భాగమయ్యారు. ఈ ఉద్యమం అనేక మంది ప్రాణత్యాగాలకు సాక్ష్యమైంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలు, పరిశ్రమల అభివృద్ధి, ఐటీ రంగంలో పురోగతి రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయి. గ్రామీణాభివృద్ధి నుంచి పట్టణాభివృద్ధి వరకు ప్రతి రంగంలో తెలంగాణ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. అయితే ఆవిర్భావ దినోత్సవం మనకు కేవలం ఆనందం మాత్రమే కాదు, బాధ్యతను కూడా గుర్తు చేస్తుంది. ఉద్యమంలో త్యాగం చేసిన అమరుల ఆశయాలను నిలబెట్టడం, సమాన అభివృద్ధి సాధించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజల సంక్షేమం, సమాజంలో సమానత్వం, యువతకు అవకాశాలు – ఇవే నిజమైన తెలంగాణ లక్ష్యాలు కావాలి. జూన్ 2 సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జెండా ఆవిష్కరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అమరవీరుల స్మరణ కార్యక్రమాలు జరుగుతాయి. ప్రజలు ఉత్సాహంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం మనకు ఒక స్ఫూర్తి. పోరాటం చేస్తే సాధ్యం కానిదేమీ లేదని చాటిన చరిత్ర. ఈ రోజు ప్రతి తెలంగాణ వాసి గర్వంగా తలెత్తి చెప్పే రోజు .

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.. పొలానికి దారి చూపించాలికామేపల్లి మండలం సాతాని గూడెం గ్రామానికి చెందిన కన్నేటీ రంగయ్య తనకు ముచ్చర్ల రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 255, 262లో ఆరు ఎకరాల 20 గుంటల వ్యవసాయ భూమి ఉందని, ఈ పొలంలోకి వెళ్లేందుకు దారి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ తహసిల్దార్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**అనాథ బాలికకు ఎం.పి.హెచ్.డబ్ల్యూ సీటు**

ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామానికి చెందిన ఎం.వెన్నెల తనకు తల్లిదండ్రులు లేరని, 10వ తరగతిలో 493 మార్కులతో ఉత్తీర్ణత సాధించానని, తనకు ఎం.పి.హెచ్.డబ్ల్యూలో సీటు ఇప్పించాలని కోరుతూ అర్జీ పెట్టుకున్నారు. దీనిపై ఆర్.సి.ఓ బీసీ సంక్షేమ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన కె.వెంకటేశ్వర్లు భవన నిర్మాణ కార్మికులకు అందించే ప్రసూతి ఆర్థిక సహాయం తనకు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లేబర్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

## ఎల్లారెడ్డి నియోజకవర్గంలో సరికొత్త రికార్డు

**ఒకే రోజు సుమారు 700కు పైగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు**



**రామారెడ్డి రాజముద్ర న్యూస్:** ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తూ, ఒకే రోజు నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 700కు పైగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రామారెడ్డి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు బిట్ల రాజకళ & షేక్ షబీన , అలాగే యుద్ధ గ్రామంలో మొగుళ్ళ బాలమని శివరామ గౌడ్, అవుసుల పురుషోత్తం, లక్ష్మీ సత్యనారాయణ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, "ఎల్లారెడ్డి నియోజకవర్గ చరిత్రలో ఈరోజు ఒక ప్రత్యేకమైన రోజు. పేదల జీవితాల్లో వెలుగులు నింపే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వందలాది కుటుంబాలు కొత్త ఇంట్లోఅడుగుపెడుతున్నాయి. ఒకే రోజు 700కు పైగా గృహప్రవేశాలు జరగడం నియోజకవర్గానికి గర్వకారణం" అని అన్నారు. తి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవితం అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి అందేలా నిరంతరం కృషి కొనసాగిస్తామని తెలిపారు. కొత్త ఇంట్లో అడుగుపెట్టిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, జీవితకాల కలను నిజం చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుంటూ ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్న నాయకుడిగా ఎమ్మెల్యే గుర్తింపు పొందుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్, తాసిల్దార్ ఉమలత, ఎం పి ఓ తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొగుళ్ళ ప్రవీణ్ గౌడ్, రామారెడ్డి మండల సర్పంచ్ బండి ప్రవీణ్, ఏఎంసి డైరెక్టర్ రావుఫ్, సర్పంచులు, ఏవో భాను శ్రీ, సూపర్వైజర్ జ్యోతి, ఏపీవో ధర్మారెడ్డి, ఉపసర్పంచ్లు , వార్డు మెంబర్స్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు & నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.32 లక్షల ఆర్థిక సాయం

- 320 మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- పేద కుటుంబాలకు భరోసా



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** తిరుమలాయపాలెం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా విశేష సేవా కార్యక్రమం నిర్వహించారు. గత మూడు రోజులుగా మండలంలోని పలు గ్రామాలు, తండాల్లో విస్తృతంగా పర్యటించిన ట్రస్ట్ ప్రతినిధులు ఇటీవల వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.మండల పరిధిలోని బాలాజీనగర్ తండా, వెదుళ్లచెరువు, పిండిప్రోలు, తెట్టేలపాడు, కేశవాపురం, తిప్పారెడ్డిగూడెం, అజ్మీర తండా, జల్లేపల్లి, హైదర్‌సాయిపేట, పడమటి తండా, జోగులపాడు, పాతర్లపాడు, గోల్ తండా, చంద్రు తండా, దమ్మాయిగూడెం, మెడిదపల్లి, మేకలతండా, మహ్మదాపురం, ఇస్లావత్ తండా, సుబ్లేడ్, హస్నాబాద్, లక్ష్మీదేవిపల్లి, రఘునాథపాలెం, మంగలబండా తండా, కాకరవాయి, వెనెకుంటా తండా, సోలిపురం, జూపెడ, పైనంపల్లి, రాజారం, బచ్చోడు తండా, బచ్చోడు, బీరోలు, తాళ్లచెర్వు, తిమ్మకాపేట, ఎర్రగడ్డ, కొక్కిరేణి తదితర గ్రామాల్లో ఇటీవల మరణించిన 320 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.32 లక్షల ఆర్థిక సహాయంఅందజేశారు. ఈ సందర్భంగా పలువురు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, తమ ఆపద సమయంలో అండగా నిలిచి ఆర్థిక సాయం అందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర మనోవేదనలో ఉన్న సమయంలో ఈ సహాయం ఎంతో ఊరటనిచ్చిందని పేర్కొన్నారు.ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావాలనే లక్ష్యంతో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సామాజిక బాధ్యతతో చేపడుతున్న ఈ కార్యక్రమాలు పేద, బలహీన వర్గాల కుటుంబాలకు భరోసానిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాయని స్థానిక ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల అశోక్, మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్, మండల నాయకులు ఉన్నాం రాజశేఖర్, పోట్ల కిరణ్, తాటికొండ కిరణ్, గొల్ల లింగన్న, ధరావతు సుజాత, నరసింహారావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్, గుగ్గిళ్ళ అంబేద్కర్, ఫయాజ్, బానోత్ చిమ్లా, నల్లబోతు లింగన్న, పుసులూరి సురేష్, బెజ్జనబోయిన రాంబాబు, సంఘబత్తుల సుమన్ రెడ్డి, నల్లమల్ల ప్రతాప్ రెడ్డి, కర్నాటి రాజేంద్రప్రసాద్, దుబ్బాకుల పిచ్చయ్య, గూగుల్ త్తు లక్ష్మి, గూడూరు ఉపేందర్, నరేష్, బైర మహేష్, బాలాజీ, కుంభం ఉపేందర్, వేల్పుల వీరన్న, వీరదాసు వినోద, లూనావత్ తిరుపతి, గుగులోత్ కమల, చామకూరి శ్రీనివాస్, రమేష్, మల్సూర్, నరసయ్య, సంజీవరావు, పూసులూరి రమేష్, జడల రమేష్, గోగులోతు సురేష్, బానోత్ అనిల్, షేక్ కరీం, గుగులోతు వీరన్న తదితర ప్రజాప్రతినిధులు, ట్రస్ట్ ప్రతినిధులు, గ్రామ పెద్దలు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

